# <u>మనం ఆలోచిద్దాం</u>

## కలిసి పని చేద్దాం

## మన నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుదాం

"మనం ఆలోచిద్దాం" అంటే ప్రస్తుతం ఎటువంటి ఆలోచనా లేకుండా పనిచేస్తున్నాం అని ఏ మాత్రం కాదు. "కలసి పనిచేద్దాం" అంటే ఎవరు ఏం పని చేస్తున్నా, నియమాలను అతిక్రమిస్తున్నా కలుపుకుని పోదాం అని కూడా కాదు.

2. "మనం ఆలోచిద్దాం" అంటే మనం మన చుట్టూ కట్టుకున్న కృత్రిమ పరిధులని ప్రశ్నిద్దాం అని. ఆలోచనా తమసత్వాన్ని పూర్తిగా విడుద్దాం అని. "మనం ఆలోచిద్దాం" అన్న వాక్యంలో "మనం" అనే పదానికి, పట్టణ అభివృద్ధి శాఖకు సంబంధించి ప్రత్యేకమైన, విస్తృతమైన అర్థం ఉంది. ఏ ఇతర శాఖలో లేనంతగా, పురపాలక సంఘాలు అందించే సేవలు, ప్రజాప్రయోజనాలు మరియు వాటి యొక్క నిర్వహణ, ప్రజాభాగస్వామ్యంతో ముడిపడివుంది. ఉదా: పట్టణ పారిశుద్ధ్యతకు సంబంధించిన ప్రజాసేవలు. "కలసి పనిచేద్దాం" అంటే పట్టణాభివృద్ధి, అందరి భాగస్వామ్యంతోనే సాధ్యపడుతుంది అని ఒక ఖచ్చితమైన అవగాహనకు రావడం, ఇలాంటి భాగస్వామ్యానికి కావలసిన వేదికలను రూపొందించడం, వాటిని దీర్ఘకాలం కొనసాగేలా సుస్థిరపరచడం.

3. మనిషి పుట్టిన దగ్గర నుంచి, కాలం చేసేదాకా, మధ్యలో కూటికి, నీరుకి మన మున్సిపాలటీలతోనే ముడిపడివుంది అన్నది, మన శాఖలో అందరికీ తెలిసిన నానుడి. ఈ విషయం మనం అందరం గర్వించదగ్గ విషయమైనా, వీటిని అమలుపరచుటంలో, ఇంకొంచెం ఆలోచిద్దాం, **<u>మనం గుర్తించిన భాగస్వామ్యులను ఆలోచింపచేసేలా చేద్దాం</u>**. ఇంకొంచెం కలిసి పనిచేద్దాం. మన నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుదాం.

4. పట్టణీకరణ అత్యంత వేగంగా పెరుగుతున్న ఈ తరుణంలో ఇటువంటి పనితీరు మాత్రమే ప్రజా సమస్యలను పరిష్కరించడంలోను, ప్రభుత్వ యంత్రాంగ సాఫల్యతకు ప్రామాణికంగాను పరగణించబడుతుంది. ఈ దిశలో, వివిధ ప్రజాప్రయోజన అంశాల్లో పురపాలక సంఘాలు ఏ విధమైన కార్యక్రమాలు చేపట్టవచ్చో, సూచించుటకై ఈ క్రింది సమాచారం పొందుపరచడమైనది.

## 5. <u>“మనం ఆలోచిద్దాం” సంస్కరణ యొక్క ప్రక్రియ:</u>

i. మనం ఆలోచిద్దాం అనే సంస్కరణలో ప్రాథమిక అంశం: - భాగస్వామ్యులను అందరినీ ఆలోచింపచేయుట.

ii. దీనికై, ముందుగా పురపాలక సంఘంలోని వివిధ ప్రజాప్రయోజనాల స్థాయి, సమస్యలు మెదలైన వాటిని అంతర్గతంగా సిబ్బంది సమావేశాల్లో గుర్తించి, వీటిని లిఖిత రూపంలో తీసుకురావాలి. పిమ్మట **"ప్రజా సమస్యలపై పరిష్కరాలకు - ఉత్తమ ఆలోచన" అనే పోటిని** రూపొందించి నగరంలో నిర్వహించాలి. ఈ **పోటి** గురించి విస్తృత ప్రచారం చేయాలి. అయితె, ఉత్తమ ఆలోచనలు పురపాలక సంఘం యొక్క పాత్ర మరియు ప్రజల యొక్క పాత్ర- రెండిటి గురించి కూడ విశదీకరించాలి అని ఖచ్చితంగా ముందె తెలుపాలి.

iii. ఈ ఈ పోటిల్లో ఉత్తమ ఆలోచనలు అందజేసిన వారికి (సౌలభ్యం బట్టి 5-30 మంది) వారి ఫోటోలతో సహ వారి ఆలోచనతో పాటు పట్టణంలోని డిస్ప్లే బోర్డ్ నందు ప్రదర్శించబడును అని ముందుగానే తెలియజేయాలి.

iv. ఈ పోటిల్లో బడి పిల్లలు, మహిళా సంఘాలు, మేధావులు మొదలైన వారు పాల్గొనేలా, అందరిని ఆహ్వానించాలి.

v. అయితే ఏ ఏ అంశాలకు సంబంధించి ఆలోచనలు సేకరించబడుతున్నదో, ముందుగానే తెలపాలి. ఈ ఈ అంశాలకు సంబంధించిన సమాచారన్ని, తగిన సూచనలు చేసె నిమిత్తం, ముందుగానే అందుబాటులోకి తేవాలి. ఉదా: అంశం - తడి చెత్త, పొడి చెత్త వేరు చేయుట. దీనిపై అందజేసె సమచారం, పురపాలక సంఘం ఇంటి నుండి చెత్త సేకరణ ఎ విధంగ చేస్తున్నది, ఇంటి వద్ద తడి చెత్త, పొడి చెత్త వేరు చేయక పోవటం వల్ల వస్తున్న సమస్యలు, అసలు తడి చెత్త, పొడి చెత్త వేరు చేయవలసిన అవశ్యకత మొదలైన **సమచారం పోటి ముందే, మున్సిపల్ కార్యలయంలో పోటిలో పాల్గొనే ఔత్సాహికులకు అందుబాటులో తేవాలి. ఈ విషయాన్ని పోటీ ప్రచారం లొ తెలపాలి.**

vi. ఆ తర్వాత, భాగస్వామ్యుల అందరీతోటి వచ్చిన ఆలోచనలు చర్చించటానికి, పట్టణ స్థాయి సమావేశాన్ని నిర్వహించాలి. ఈ సమావేశంలో ప్రజప్రతినిధులను, జిల్లా స్థాయి అధికారులను కూడ ఆహ్వానించాలి. ఈ సమవేశాంలో ఉత్తమ ఆలోచనలు అమలుపరుచటకై ప్రణాళికను రూపొందించుకోవాలి.

vii. అయితే ఇటువంటి ఆలోచింపచేసే కార్యక్రమాలు ఉదా: బడి పిల్లలకు మరియు యువతకు వ్యాసరచన పోటిలు మెదలైనవి. పోటి అనంతరం కూడా తరుచుగా నిర్వహించాలి.

5.1 **"కలిసి పని చేద్దాం" కార్యక్రమంపై కొన్ని సూచనలు :**

| క్రమ సంఖ్య | ప్రజాప్రయోజనం | మనం ఆలోచించటానికి, ఇతరులను ఆలోచింపచేయాటానికి, కలిసి పనిచేయాటానికి కొన్ని కార్యక్రమాలు |
|---|---|---|
| 1 | సాలిడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ (ఎస్.డబ్ల్యు.ఎం) | • ఇంటి వద్దే తడి చెత్త, పొడి చెత్త వేరు చేయటం పై ప్రజలలో అవగాహన కల్పించటం. మొత్తం ఎం.ఎస్.డబ్లులో, కార్పొరేషన్స్ లలో 60% పైన మరియు మున్సిపాలిటీలలో 70% పైన తడి చెత్తగా కలదు.<br>• ఇటువంటి అవగాహన కార్యక్రమాల తరువాత ఈ విషయం అమలు యొక్క పర్యవేక్షణను ఆ ప్రాంతపు ప్రజాసంఘాలు, వాలంటీర్లు, మహిళా సంఘాలకు అప్పజెప్పడం.<br>• **పరిచయం కార్యక్రమం అమలుపరుచుట**.<br>• అటు సంబంధిత ప్రభుత్వ అధికారులతోటి, ప్రజాప్రతినిధులతోటి, ప్రజసంఘాలు, నిపుణులతో కూడి ఉన్న పట్టణ పారిశుద్ధ్య టాస్క్‌ఫోర్స్‌ను స్థాపించుట. ఈ కమిటీ యొక్క సమావేశాలను క్రమంగా నిర్వహించుట.<br>• చెత్త యొక్క ఉత్పాదనను తగ్గించుట, రీసైక్లింగ్ పై ప్రజలలో అవగాహన కల్పించుట.<br>• ఇంటి వద్దే చెత్తను ఉపయోగకరమైన రీతిలో వాడే పరిజ్ఞానాలపై ప్రజలలో అవగాహన కల్పించుట.<br>ఉదా:- ఇంటి వద్దే తడి చెత్తను మొక్కలకు ఎరువుగా మార్చి వాడటం, గ్యాస్ ఉత్పాదాన, ఇటువంటి విషయాలలో ఇతర ప్రభుత్వ సంస్థలు అందిస్తున్న సబ్సిడి సమాచారం.<br>• పట్టణాన్ని పరిశుద్ధంగా ఉంచడంలో అవశ్యకతను ప్రజలలోకి తీసుకువెళ్ళటం. ఈ కార్యక్రమాలలో చదువులు ఆటంకం కలుగకుండా బడి పిల్లలను, మహిళా సంఘాలు, ఎన్.జి.ఓ లను భాగం చేయుట.<br>• ఇంటి నుండి చెత్త సేకరణలో, మనకు ఉన్న మున్సిపల్ సిబ్బందిని దృష్టిలో పెట్టుకొని, అవసరం ఉన్న చోట మహిళా సంఘాలు మొదలైన కమ్యునిటీ బేస్డ్ సంస్థలకు పాత్ర రూపొందించుట. |

| | | |
|---|---|---|
| 2 | ప్రభుత్వ స్థలాల పరిరక్షిణ, పార్క్స్ & ప్లే గ్రౌండ్స్‌ను, శ్మశానవాటిక అభివృద్ధిపరుచుట | • ప్రభుత్వ స్థలాల యొక్క పట్టికను ప్రజల ముందుంచుట.<br>• స్థలాల పరిరక్షిణకై, పార్క్స్ & ప్లే గ్రౌండ్స్‌ను, వాకింగ్ ట్రాక్స్ మరియు శ్మశానవాటిక అభివృద్ధిపరుచుట కై నిధుల క్రూడీకరణ ప్రజాసంస్థలకు అప్పగించుట. ఉదా: రోటరీ క్లబ్, లయన్స్ క్లబ్ లాంటి సంస్థలకు అప్పగించుట.<br>ఉదా: ప్రభుత్వ స్థలాల కు తాత్కలిక కంచె వేయుట, ఇసుకను తరలించి కనీస లైటింగ్ కల్పించుట.<br>• ప్రభుత్వ స్థలాల పరిరక్షిణ, పార్క్స్ & ప్లే గ్రౌండ్స్ ప్రణాళిక, పరిరక్షణ, పర్యవేక్షణ మరియు అభివృద్ధిపరుచుటకై ప్రజాకమిటీలను స్థాపించుట. |
| 3 | అర్బన్ గ్రీనరీ | • ప్రజాసంస్థల సహాయంతో, సంఘాల సహాయంతో ఎవెన్యు ప్లానిటేషన్ మరియు పరిరక్షణ.<br>• ఇంటి వద్ద మొక్కల పెంపకంపై ప్రజలలో అవగాహన, హర్టికల్చర్ శాఖతో సమన్వయం.<br>• మున్సిపల్ స్కూల్స్ ప్రాంగణాలలో చిన్న తరహ ఉద్యానవనాల అభివృద్ధి. |
| 4 | సానిటెషన్ | • మరుగుదొడ్లు లేని, ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలు మరియు స్లం ప్రాంతాలను గుర్తించుట.<br>• స్లం ప్రాంతాలలో కమ్యూనిటి బేస్డ్ పబ్లిక్ టాయిలేట్స్ అభివృద్ధి మరియు నిర్వహణ.<br>• పరిసరాల పారిశుద్ధ్యం, బహిరంగ మలవిసర్జన (open defecation), మురుగు నీటి కాలువలో చెత్తను పడేయడంలో కలిగే నష్టాలను మొదలైన అంశాలపై ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించుట మరియు వీటి పర్యవేక్షణకై లోకల్ కమిటీలను లేదా ఆ ఆ ప్రాంతల నుంచి వాలంటీర్లను నియమించుట. ఈ ఈ కార్యక్రమాలలో మెడికల్ కాలేజీ విద్యార్థులు మొదలైన యువత కూడా పాల్గొనేలా చేయడం. |
| పై పెర్కొనబడిన ప్రజాప్రయోజనాలు, కార్యక్రమాలు ఆలోచింపచేయడానికి సూచికలు మాత్రమే. | | |

## 6. "కలిసి పనిచేద్దాం" కార్యక్రమాలో కొన్ని ముఖ్య విభాగలు:

6.1 ప్రజాభాగస్వామ్యానికి పరిధి ఉన్న ప్రజాప్రయోజనాలను, భాగస్వామ్యులను గుర్తించడం.

6.2 ఈ భాగస్వామ్యులతో అవగాహన కార్యక్రమాలు మరియు కార్యాచరణ ప్రణాళిక.

6.3 ఈ ప్రణాళిక అమలుపరుచటానికి కమిటీలు మరియు సభలు వంటి వాటిని అమలులోకి తెచ్చుట.

6.4 ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు మరియు జిల్లా అధికారులకు తగిన సమచారం ఇచ్చి వారి సహాయం అర్థించుట. వారికి ఒక నిర్దిష్టమైన పాత్ర కల్పించుట.

6.5 ఈ ఈ కార్యక్రమాలను అమలు యొక్క తీరు మరియు గతి, సాధించిన ప్రగతి, లిఖిత రూపంలొ మరియు ఫోటులు భద్రపరుచుట మరియు పై అధికారులకు, ప్రజాప్రతినిధులకు చేరవేర్చుట.

7. **"కలిసి పనిచేద్దాం" కార్యక్రమంతో కొన్ని ముఖ్య లాభాలు:**

7.1 ప్రజలకు పాలన యంత్రాంగానికి సహేతుకమైన, ఆరోగ్యకరమైన సంబంధాలు .

7.2 ప్రజల కాంక్ష/అవసరాలు మరియు జరుగుతున్న అభివృద్ధి మమేకం.

7.3 ప్రభుత్వ అధికార యంత్రాంగంపై తగ్గే పని ఒత్తిడి మరియు వారి పట్ల చేస్తున్న పనిలో ప్రజలలో సదాభిప్రాయం.

7.4 తక్కువ ఖర్చుతో, తక్కువ సమయంలో ప్రజా సమస్యలకు దీర్ఘకాలిక పరిష్కారాలు.

8. ముందుగా "మనం ఆలోచిద్దాం - కలిసి పనిచేద్దాం" అన్న పిలుపును, సందేశాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్ళాలి. సాధ్యమైనంతలో ప్రజా సేవా సంస్థలు ఉదా: రోటరీ క్లబ్ మొదలైన సంస్థల సహాయంతో పట్టణంలోని ముఖ్య ప్రదేశాలలో, కూడలి యందు ఈ సందేశాన్ని ఫ్లెక్సి బోర్డు మెదలైన వాటి ద్వారా ప్రదర్శించాలి. మున్సిపల్ లైసెన్స్ ద్వారా ప్రదర్శించబడుతున్న హోర్డింగ్‌లలో ఆ సంస్థల సహాయంతో ప్రకటనలో కొంత భాగాన్ని "మనం ఆలోచిద్దాం - కలిసి పనిచేద్దాం" సందేశానికి కేటాయించాలి. వివిధ సమవేశాలలో "మనం ఆలోచిద్దాం" అన్న సందేశాన్ని చర్చించాలి. ఈ కార్యక్రమాన్ని అమలుపరుచుటకు ప్రణాళికను రూపొందించుకొవాలి.

9. పట్టణ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యానికి సృజనాత్మకత అవసరం. పెన చెప్పినవే కాకుండా ఆయా అవసరాలను బట్టి మరిన్ని కార్యక్రమాలను చేపట్టవచ్చు. చేపట్టిన కార్యక్రమాల వివరాలు యితరులతో పంచుకుంటే యితర మున్సిపాలిటీలలో కూడా అమలు చేసే అవకాశం వుంది. ఉదాహరణకు మిర్యాలగూడలో ప్రజల భాగస్వామ్యంతో పార్క్ అభివృద్ధి చేశారు. సాలురులో డంప్ యార్డును రిసోర్స్ పార్క్‌గా ప్రజల భాగస్వామ్యంతో చేపట్టారు. కరీంనగర్, వరంగల్ మున్సిపాలిటీలలో ఎన్.జి.ఓ సహకారంతో రోడ్ జంక్షన్ పనులు చేపట్టారు. నెల్లూరు పార్క్‌లో సోలార్ లైట్స్ పారిశ్రామిక సంస్థల నుండి ఏర్పాటు చేశారు.

*నేను ఒక్కరినే ఈ ప్రపంచాన్ని మార్చలేను కానీ ఒక రాయి విసిరితె సరస్సులో వచ్చే తరంగాల మాదిరిగా,*
*నా ప్రయత్నం ద్వారా అందరిలో చైతన్య తరంగాలు తీసుకురాగలను - మదర్ థెరిస్సా.*

6/13

కమీషనర్ & సంచాలకులు